విషయాన్ని విపులీకరించి' నాన్నా! నా మరణసమయంలో మీరంతా నా కోర్కెను మన్నించడమే నాక్కావల్సింది. నా కోరికకు విరుద్ధంగా ఏంజరిగినా నే నొప్పుకోను. రంగడిని దత్తతీసుకోనండి. వాడు గుణవంతుడు. మన రెండు కుటుంబాలు పొరపొచ్చాలు లేకుండా ఏకమై సుఖిస్తే నే నెంతో సంతోషంతో కండ్లుమూయగలను. చెప్పు నాన్నా! చెప్పు...ఏమంటావు?' అడిగాడు తండ్రివైపు ఆశగా చూస్తు.

'బాబో! యింత కాలం నీకోర్కెను ఏదీ కాదన్నాను. నీ ఆత్మకు తృప్తికలిగిస్తాను. రంగా! ఈ మృత్యుముఖాన వున్న కుమారుని సాక్షిగా నీవు నా దత్తపుత్రునివి-నీవే నాకు దిక్కు' అంటూ వచ్చే కన్నీటిని రెప్పల చాటున బిగబట్టి గాఢంగా కుమారుని ఒకవేపు రంగడిని ఒకవేపు గుండెంకత్తుకొన్నాడు.

అప్పుడే అక్కడికివచ్చి అదంతా చూస్తున్న చిట్టి తండ్రి ఆశ్చర్యంతో......దుఃఖంతో.....సుబ్బరాజు తండ్రిని గాఢంగా కౌగలించుకొన్నాడు.

అదంతా చూస్తున్న సుబ్బరాజు కనులలో ఆనంద బాష్పతరంగాలు వెల్లువలా ప్రవహించాయి.

జైహింద్





- తక్కువ ధర
- చిరకాలమన్నిక
- చక్కని అల్లిక

*

ఇవే ఎవరెడి బనియన్ల విశిష్టత

ఎవరెడి నిట్టింగ్ కంపెని
బి. ఎస్. సుందరం రోడు
తిరుపూరు


# ఆదర్శ మూర్తి

* రచన: శ్రీ వై. కె. మూర్తి *

కమలకు కల్యాణమై నాలుగోనాటికే భర్త చనిపోవడంవల్ల ఆశించిన తీయనిఘడియలు, అనుభవించబోయే అమరసౌఖ్యము అన్నీ తృటిలో కలలుగా మారినాయి. మధువును గ్రోలబోయే మధుపం నోటిలో మన్నుపడింది. కమల భవిష్యత్తు అంతా చీకటిగా మారిపోయింది. చివరకు ఆమెకు మిగిలింది గంపెడు దుఃఖం, కడివెడు కన్నీళ్ళూ-ఆనాటినుంచే కమల జీవితం అంధకారంలో అడుగుపెట్టింది. క్షణక్షణానికీ కన్నీళ్ళతో కుమిలిపోయేది. బ్రతికినన్నాళ్ళూ యిలా కన్నీటి సౌఖ్యమేనా అని బాధపడేది. కొంతకాలానికి కమల మనసున రాయిచేసుకొని తల్లిదండ్రి సలహామీద ఉద్యోగంలో ప్రవేశించింది. చదువుకున్నందుకు కమల కులాభమే అయింది. కమల ఆఫీసులో పని చేస్తున్నా ఎవరితోనూ మాట్లాడదు. ఆమె ముఖంలో విచారం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. నవ్వుతూ ఎవరితోను మాట్లాడి ఎరుగదు. కొందరు ఆమెకు గర్వం అన్నారు. ఎవరేమి అన్నా ఏమిలక్ష్యపెట్టేది కాదు. ఆమె ఆఫీసులోనే పనిచేస్తున్న ఆనంద్ కు మాత్రం కమల ప్రవర్తనకు బలమైనకారణం ఒకటి వుండి వుంటుందనుకున్నాడు. ఎందుకు ఎప్పుడూ అలా విచారంగా వుంటుందో తెలుసుకోవలెనని ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. ఆమెనే అడిగి తెలుసుకోవాలనుకున్నాడు. ఓ రోజు సాయంత్రం ఆనంద్ ఏదో ఆలోచిస్తూ పార్కులో

(తరువాయి 88వ పేజీలో)

ELTEX

ఎల్టెక్స్

మోటారులు - పంపులు

వ్యవసాయిక, యంత్రపరిశ్రమల అవసరాలకు ఆదర్శప్రాయంగా ఉపకరిస్తాయి.



ఎలెక్ట్రిక్ మోటార్లను, పంపులను విరివిగా వాడి, సరకు ఉత్పత్తిని అభివృద్ధి పరచుకోండి.

: తయారుచేయువారు :

ఎల్టెక్స్ ఇంజినీరింగ్ కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్.

కోయంబత్తూరు-6

బ్రాంచి: తంబుశెట్టి వీధి, మదరాసు-1

డిస్ట్రిబ్యూటర్లు:-

క్రిష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు:-శేఖర్ అండు కావు, కోర్టు వీధి, విజయవాడ.

తూర్పు గోదావరి:-శ్రీ శ్రీనివాస ఎంటర్ప్రైసస్, రామచంద్రపురం.

తెలంగాణ, కర్నూలు:-కోయమత్తూరు ఇంజినీరింగ్ సర్వీస్, 7-2-211

ఘస్మండి రోడ్డు, సికింద్రాబాద్-8


(24వ పేజీ తరువాయి)

కూర్చున్నాము. యింతలో కమలకూడా పార్కులోకివచ్చి ఒక బల్లమీద కూర్చుంది. ఆనంద్ ఆమెను చూసి దగ్గరగావచ్చి 'కమలగారూ!' అని పలుకరించాడు. ఆమె అదరిపడింది. కాని వెంటనే అతన్నిచూసి 'ఏమిటండీ!' అన్నది. 'మిమ్మల్ని ఒక విషయం అడుగాలనుకుంటున్నాను. అపార్థం చేసుకోపపోతే...'అన్నాడు. 'పగారమయిన విషయాన్ని ఎప్పుడూ అపార్థం చేసుకోను!' అంది కమల. 'మిమ్మల్ని ఎప్పుడు చూసినా ఏదోవిచారంగా కనబడతారు. అందుకు కారణమేమిటో తెలుసుకోవచ్చా!' ఆమె ఒక వేడి నిట్టూర్పువిడిచింది. పేలవంగా పొడినవ్వు నవ్వింది. 'నాజీవితాన్ని గురించి తెలుసుకోవాలనే శ్రమ మీకెందుకు?' అంది. 'తోటివారి కష్టసుఖాలు' తెలుసుకోవటం తప్పు కాదుగా' అన్నాడు ఆనంద్' 'నా దంతా ఒక విషాదగాథ' అని గతంలో జరిగిన దంతా చెప్పింది. ఆనంద్‌తో కమల. ఆనంద్ కళ్ళ వెంట అప్రయత్నంగా భాష్పాలు రాలాయి. 'అంతా అయిపోయింది. నా బ్రతుకు అడివిగాచిన వెన్నెల అయింది. ఏదో జీవిస్తున్నా మాటు

వారిన చెట్టులా' అంది గద్గదికంగా. నిండా ఇర వై ఏళ్లుకూడా నిండని మీకు ఈ లేత వయస్సులో యీ దుర్భర వైరాగ్య జీవితమా!' అన్నాడు. 'కాక ఏముంది? కదలినా మెదిలినా సంఘం కస్సుమని లేనిపోని అపవాదులు అంటగడు తుంది. గౌరవం జీవించటానికి యీ కళ్ళు సంఘంలో నాబోటి వితంతువులకు స్థానం లేదు. ఇంతే నా బ్రతుకు యిలా జీవితాంతం తెల్లారి పోవలసిందే-' అంది. ఆమె కంఠంలో ఎంత దుఃఖం మిళితమై వుందో, ఎన్ని కోర్కెలు అణ గారి పోయాయో. ఆనంద్ ఏదో ఆలోచించు కొని యిలా అన్నాడు కమలతో. 'మీకు అభ్యంతరం లేకపోతే నేను మిమ్మల్ని వివాహ మాడతాను' అన్నాడు. కమల వులిక్కిపడింది. పలచని పెదిమలపై పేలవంగా నవ్వి-'నా జీవి తాన్ని పరీక్ష చేస్తున్నారా' అంది. 'లేదు. నా జీవితాన్ని పరిశీలించుకునే యీ విషయం మీకు చెప్పాను-' అన్నాడు. 'ఆనంద్ గారూ! యిదంతా ఒట్టి-భ్రమ, అలా చేస్తే సంఘం మనమీద విరుచుకుపడదూ-' అంది. 'అదే పొరపాటు అంటాను-ఈ సంఘం కళ్లుండి నిజాన్ని చూడ లేదు. నేను సమాజాన్ని లెక్కచేయను. ఎప్పుడో అవధులు దాటిపోయాను. మనం సమాజాన్ని వ్యతిరేకించినా చేసేది తప్పు పని కాదుగా. జీవితకాలం ఏడుస్తూ జీవించడం సంఘానికి బాగుంటుందా? అనుభవించటం, ఆనందించటం వ్యక్తికిచ్చిన స్వతంత్రం, సంఘు సంస్కర్తలు వెలుగుబాటలోకి అడుగుపెట్టాలి. అప్పుడే భవిష్యత్తుకుదారి-' అన్నాడు. 'అలా అయితే నాజీవితంలో మళ్ళీ వసంతం తొలక రించింది ఆనంద్, మా నాన్నను ఒప్పించట మంత కష్టమైనపనికాదు...' అంది కమల. అయితే కమల తండ్రితో ఈ విషయం చెప్ప టానికి కొంచెం వెనుకాడింది. పాతకాలపు తండ్రి యీ విషయానికి అనుమతిస్తాడా అని సంశయించింది. కాని ఆనంద్ మాత్రం యీ విషయంలో ముందంజ వేశాడు. ఆయన మొదట ఆశ్చర్యపోయాడు. తర్వాత కూతురు భవిష్య




మేము అతినూతనమైన యంత్రసాధనములను ఉ... అతి సరసమగు, ఆకర్షణీయముగా, నేత్రానందమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారు... న్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

SIVAKUMAR INDUSTRIALS.
BHAVANI (SI)
P. B. No. 38 Tel: "JAMAKALAM"
Phone No. 265

గత 55 సంవత్సరములనుంచీ
ప్రసిద్ధిచెందినది.




మంచి ఆకుతోను, శ్రేష్ఠమైన పొగాకుతోనూ
తయారించిన
సమద్, జాడీ & సాదా
బీడీలనే వాడి, ఆనందించండి.
తయారించువారు
సమద్ బీడీ ఫేక్టరి
వేలూరు (N. A.)
ఫోన్: ఆఫీసు 246. రెసిడెన్స్ 124
Tel: "SAMADBIDI"

త్తును నెమరు వేసుకుని తమాయించసాగాడు. చివరకు సమాజాన్ని ఎదిరించి ముందుకుపోవటం కష్టమైనపని. ఇప్పటికే లోకపు కాకిగోల భరించలేకున్నాను' అన్నాడు బాధకు. 'అన్నీ తెలిసిన మీరుకూడా యిలా మాట్లాడితే ఎలా చెప్పండి. ఆ దుష్టసంఘపు అడ్డుగోడలు అధిగమించి ముందుకు పోవాలి. నీతి అయిన మాటకే ఇవ్వముగా జీవితంలో నవ్వుతూ వుండాలి. అంతే కాని ఒకరికి దడిసి ఎంత కాలం ఒదిగి వుంటాము-' అన్నాడు.

'ఆనంద్ నువ్వు సంఘాన్ని సంస్కరించడానికి వచ్చిన ఆదర్శమూర్తివి' అన్నాడు కమల తండ్రి ఆనందును. 'అమ్మా కమలాయిలారా!' అని కూతుర్ని సిలిచాడు, కమల వచ్చింది. నా తల్లి జీవితం ఇహ ఎప్పుడూ దుఃఖ మిళితమే అనుకున్నాను. నీ జీవిత అంధకారంలో జ్యోతి వెలిగించాడమ్మా ఆనంద్, నాతల్లికి చల్లనిరోజులు రావటమేగా నాకూ కావలసింది. కలకాలం నీవిలా వాడిపోయిన పూవులా జీవించటం నాకు మాత్రం శూలం పొడిచినట్లు వుంటుంది తల్లీ? తిరిగి నువ్వు ఒకయింటి దానివయ్యావు నాకదే పదివేలుతల్లీ! ఏదీ కుంకుమ పెట్టుకొని రామ్మా!' అన్నాడు. కమల క్రొత్త చీరకట్టుకొని బొట్టు పెట్టుకొని కళకళ లాడుతూ తండ్రిదగ్గిరకువచ్చింది. 'నాతల్లిని మళ్ళీ యిలా చూడగలిగాను. నీ జీవితంలో పునర్వసంతం తాలకరించాడు ఆనంద్!' అని ఆనంద బాష్పాలు రాలుస్తూ కూతురుచేతిని ఆనంద్ చేతిలో వుంచి 'కలకాలం సుఖంగా వుండండి!' అని జీవించాడు ఆ దంపతులను.

---

స్త్రీ హృదయంలో విలువని సంపాయించాలంటే పురుషుడు తన బైటవిలువని ఆమె హృదయంలో ప్రతిఫలింప జేయాలి.

—చలం.

స్త్రీ అంటే ఒక ఎముక, పిడికిలిజుట్టు, గుడ్డపీలిక—